31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 24 ఫిబ్రవరి 2026 పేజీలు : 8




### రోడ్డు ప్రమాదాల నివారణకు
# సమగ్ర చర్యలు

**జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 23 :** జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు డీఆర్ఎస్సీ చైర్మన్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరును చైర్మన్ సమీక్షించి, సిగ్నల్స్ మరమ్మత్తులకు సంబంధిత ఏజెన్సీకి నోటీసులు జారీ చేసినట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. మంచినీళ్ల బావి సమీపంలో లైట్లు మార్పు, పోల్ మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్కు ఆదేశించారు. బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాల లభ్యతపై సమీక్షించి, పార్కింగ్ ప్రాంతంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ను ఆదేశించారు. సమీప ఆసుపత్రులకు తగినంత అంబులెన్సులు అందుబాటులో ఉండేలా డీఎంహెచ్చోను సూచించారు. కొండగట్టు ప్రాంతంలో బీటీ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఆక్రమణలను తొలగించి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఎన్ హెచ్ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు కారణమవుతున్న ఎత్తైన బెర్మ్ తొలగించాలని ఆదేశించారు. జిల్లాలోని 8 బ్లాక్ స్పాట్ ప్రాంతాలపై ఆర్ అండ్ బి శాఖ సమీక్ష జరిపింది. జగిత్యాల– పెద్దపల్లి రోడ్డులో రెండు ప్రాంతాల్లో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. రాయపట్నం–కోదాడ రోడ్డులో రూ.23 లక్షల అంచనాతో సాంకేతిక అనుమతులు పొందినట్లు పేర్కొన్నారు. చైతన్య పాఠశాల సమీపంలో రూ.21.50 లక్షల ప్యాకేజ్ పనులకు అనుమతి లభించిందని తెలిపారు. మెట్పల్లి–రంగారావుపేట రోడ్డులో రూ.12 లక్షల -2లో

### ఉచిత చేప పిల్లల పంపిణీకి బదులుగా
# నగదు బదిలీ చేయాలి

- మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటు చేయాలి.
- సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 23:** ఉచిత చేప పిల్లల పంపిణీకి బదులుగా నగదు బదిలీ చేయాలని, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ మంత్రి జీవన్రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో చేపల వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు సకాలంలో చేప విత్తనం పంపిణీ చేయకపోవడంతో విత్తన చేపలు పరిమాణం చిన్నగా ఉండడంతో మత్స్యకారులు ఆశించిన స్థాయిలో చేపలు పెరగకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ సైతం నెరవేరలేకపోవడంతో పాటు మత్స్యకారులు ఆశించిన మేరకు ప్రయోజనం పొందలేకపోతున్నారన్నారు. ఉచిత చేపల పంపిణీ స్థానంలో మత్స్యకార సహకార సంఘాలకు నగదు బదిలీ చేపట్టడంతో -2లో






### రక్తపాతానికి దూరం
# రేవంత్ రెడ్డి, శివధర్ రెడ్డి !



**చత్తీస్ ఘడ్ చంపేస్తున్నది..తెలంగాణబతక మంటున్నది**

**అక్కడ నవ్వు కుంటు డ్యాన్సులు.!**

**ఇక్కడ సాదాసీదాగా ప్రెస్ మీట్.!**

**సీఎం రేవంత్ రెడ్డి,డీజీపీలపై ప్రశంసలు**

(కట్టా నరేంద్రాచారి, సీనియర్ జర్నలిస్టు)

**అన్నలు కనిపిస్తే చాలు ఆచూకీ దొరికితే చాలు చుట్టుముట్టి చంపి శవాలను కట్టెల కట్టి తెచ్చే రాష్ట్రం ఛత్తీస్గఢ్ .ఒకరు కాదు ఇద్దరు కాదు రెండేళ్ల కాలంలో 1000 మందిని కాల్చి చంపిన చత్తీస్గడ్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా తెలంగాణలో కాంగ్రెస్ప్రభుత్వం పోలీసు అధికారులు వాటికి విరుద్ధంగా వ్యవహరించారు.మంచి విజయాలను సాధించారు..తెలంగాణలో ప్రభుత్వం అన్నల ఆచూకీ తెలిస్తే అక్కడికి మధ్యవర్తులను పంపించి తిరిగి చర్చలకు రప్పించి లొంగుబాటు చూపిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిపి శివధర్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలన్నీ నక్సలైట్ ఉద్యమాన్ని నెత్తుటి చుక్క లేకుండా శవాల మోతలు లేకుండా కన్నీటి దారాలు లేకుండా చేస్తున్నారు .**

రాజు తలుచుకుంటే చంపి శవాలను కర్రల కట్టి తీసుకురాగలుగుతారని చత్తీస్గడ్ జార్ఖండ్ ఒరిస్సా రాష్ట్రాలు అక్కడి పోలీస్ అధికారులు నిరూపించారు.ఆ సమయంలో సంబరంగా డ్యాన్స్ చేశారు.రాజు మంచి వాడైతే ప్రజలు తమ వాళ్లే కదా వారిని ప్రాణాలతో వదిలేస్తారు.ప్రాణాలు తీయడం ఎందుకని వాళ్లు..మనవాళ్లే అంటూ సీఎం,డీజీపీ అనేక సార్లు చేస్తున్నారు.ఇలా తెలంగాణలో ఏడాదికాలంగా 650 మంది మావోయిస్టుల లొంగుబాటు చూపించారు .ఇదే సమయంలో ఛత్తీస్గడ్ జార్ఖండ్ ఒరిస్సా రాష్ట్రాల్లో 1000 మందిని కాల్చి చంపి కొందరికి అక్కడే బూడిద చేసి మరికొందరిని కట్టగట్టి శవాల మూటలను కుటుంబ సభ్యులఅప్పగించారు .ఈ రక్తసిక్త ఉద్యమం గడిచిన 50 ఏళ్ల కాలంలో అనేక మందిని తమ ప్రాణాలను అర్పించేలా చేసింది. అయితే గతంలో సుప్రీం కోర్టు మన దేశ బిడ్డలను మనం చంపుకోవద్దని చెప్పింది విధితమే.ప్రభుత్వాలు మావోయిస్టుల తలలపై వేళలు నిర్ణయించి వాటి ఆధారంగా చంపి రివార్డులను పంచుకున్న పోలీసులు ,తెలంగాణలో మాత్రం దొరికిన వారిని సైతం మావోయిస్టులను క్షేమంగా ఆసుపత్రికి తరలించి చికిత్స ఆరోగ్యం కుదుట పడ్డాక లొంగుబాటు చూపిస్తున్నారు. మావోయిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నసింపుల్ నిర్ణయాలు నక్సలైట్ల పట్ల చూపుతున్న సానుభూతి వైఖరికి సానుకూలతకు వ్యక్త మవుతున్నతది.పొరుగు రాష్ట్రాల చెందినవారసైతం తెలంగాణ ప్రభుత్వం వద్ద వచ్చిఅనేక మంది దేవల్ సహా లొంగిపోయారు..ప్రతిసారి లొంగిపోయిన వారిలో 50 మంది మావోయిస్టులు ఉండగా అందులో పది మంది మాత్రమే తెలుగు రాష్ట్రాలకు చెందినవారు మిగతా 40 మంది పక్క రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు.ప్రాణభయంతో ఆ రాష్ట్రంలో పోలీసులకు కమాండోలకు చిక్కితే చంపి రివార్డు తీసుకుంటున్నారన్న భయంతో తెలంగాణలో కర్రెగుట్టలు దిగి ఖమ్మం వైపు చూస్తున్నారు.ఆసిఫాబాద్ వైపు మావోయిస్టు దళాలు వలస వచ్చి మధ్యవర్తులను ఏర్పాటు చేసుకొని లొంగుబాటుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల అమిత్ షా ఛత్తీస్గఢ్లో సమావేశం ఏర్పాటు చేసి నక్సలైట్లు అణిచివేత పట్ల మిగతా రాష్ట్రాల కంటే తెలంగాణ ప్రభుత్వం -2లో

### డబుల్ బెడ్రూం కాలనీలో
## మౌళిక వసతులు కల్పించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 23 :** జగిత్యాల పట్టణంలో వీలినం చేసిన నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం మాజీ కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడేళ్ల క్రితం 4520 డబుల్ బెడ్రూం ఇండ్లలో 4360 ఇండ్లను లబ్దిదారులకు కేటాయించిన ఇప్పటికీ వరకు పూర్తిస్థాయి మౌళిక వసతులు కల్పించడం లేదని, పలుమార్లు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందన్నారు. జగిత్యాల బస్టాండ్ను నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీ బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో ఓ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

## నానో ఎరువుల వినియోగంపై అవగాహన



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 23 :** నానో ఎరువుల వినియోగం మరియు వరిలో మేలైన రకాల ఎంపికపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహజ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా భూసారాన్ని మెరుగుపరచడం, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం వల్ల లాభాలు వివరించారు. నానో యూరియా మరియు నానో డిఏపీ వంటి నానో ఎరువులు తక్కువ మోతాదులోనే పంటలకు సమర్థవంతమైన పోషకాలు అందిస్తాయని, ఖర్చు తగ్గడంతో పాటు దిగుబడులు పెరగడంలో సహాయపడతాయని తెలిపారు. అలాగే పర్యావరణానికి హాని తగ్గి, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఏడిఏ రామచంద్రం, వ్యవసాయ అధికారి మండల రాజ్ కుమార్, గొల్లపల్లి పెగడపల్లి వెల్లటూర్, ఎండపల్లి, బుగ్గారం మండల వ్యవసాయాధికారులు,కరుణ, శ్రీకాంత్, సాయి కిరణ్, మహేష్, అక్షిత, ధర్మపురి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సమత, అజయ్, ధరణి, నవ్య రైతులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 23:** తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగులకు రావలసిన వాయిదాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గటూర్ లో జరుగుతున్న పాఠశాల సముదాయ సమావేశంలో సోమవారం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నిరసన తెలిపారు.సిపిఎస్ ఉద్యోగులకు రావలసిన బకాయిల ను వాయిదాల రూపంలోచెల్లించడం బాధాకరమని ప్రభుత్వం సకాలంలో మొత్తం చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడంతో సుమారు 1200 కోట్లకు చేరిందని, దీనితో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నామని పేర్కొన్నారు.గత ఎన్నిక ల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశారు.ప్రతితరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రక్తపాతానికి దూరం రేవంత్ రెడ్డి, శివధర్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**
విలక్షణంగా వ్యవహరిస్తుందని ప్రాణనష్టం జరగకుండా చూస్తుందని తెలంగాణ పోలీసులను ముఖ్యమంత్రిని లొంగుబాటు పాలసీ పై అమిత్ షా అభినందనలు తెలిపారు .ఉద్యమాన్ని సమూలంగా తుడిచి పెట్టే దిశగా తెలంగాణ ప్రభుత్వం లొంగుబాటుకు సేఫ్ జోన్ గా ప్రకటించారు .దీంతో రెండు రోజుల నుండి కర్రిగుట్టల వైపు ఆసిఫాబాద్ గొల్ల బుద్ధారం ఇలా మూడు వైపులా మావోయిస్టు పార్టీ చీఫ్ సెక్రటరీ దేవ్జీ అలియాస్ తిరుపతి ,మరో సీనియర్ నాయకుడు మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ గున్నులతో సహా వచ్చారు.తాజాగా సోమవారం సాయంత్రం మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి దామోదర్ ఆంధ్ర ప్రదేశ్ నుండి అజ్ఞాతంలో ఉన్న గంగన్న నరసింహారెడ్డి సహా 54 మంది మావోయిస్టులు హైదరాబాద్కు చేరుకున్నట్లు వార్తలు వస్తున్నాయి .ఇందులో దామోదర్ ఆలస్యంగా సోమవారం హైదరాబాద్ చేరుకున్నారు మిగతావారు మూడు రోజుల క్రితమే హైదరాబాద్ వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి ఆసిఫాబాద్లో 24 మంది ఖమ్మం కరిగుట్టలో 18 మంది తాజాగా దామోదర్ వెంట 16 మంది మావోయిస్టులు ప్రభుత్వానికి లొంగిపోతున్నారు.మావోయిస్టు పార్టీ 50 ఏళ్ల కాలంలో అనేక ప్రాంతాలకు విస్తరించి పేద ప్రజల పక్షాన పోరాడి 20వేల మంది తమ ప్రాణాలను అర్పించిన గొప్ప చరిత్ర గల పార్టీ ప్రభుత్వం కత్తిగట్టి వేలాది సైన్యాన్ని దించి మట్టు పెట్టడంతో దండకారణ్యం భాస్టర్,కర్రెగుట్టలు ,ఒరిస్సా, జార్ఖండ్ రాష్ట్రాల్లో వరుసగా ఎన్కౌంటర్లు జరగడం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నెంబర్ కేశవరం మొదలుకొని సీనియర్లు కనీసం వంద మందిని మావోయిస్టు పార్టీ కోల్పోయింది .దీంతో ఆ పార్టీకి చాలా గడ్డు పరిస్థితి విషాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి ఒకవైపు అనారోగ్యం రెండవ వైపు తిండి దొరకని స్థితిలో క్షీణించిపోయిన మావోయిస్టు నేతలు నడవలేని స్థితిలో హైదరాబాద్ చేరుకుంటున్నారు .ఇలా నడవలేని స్థితిలో ఉన్న చలపతి లాంటి వారిని ఒరిస్సా ప్రభుత్వం కాల్చి చంపింది కనుచూపు కోల్పోయిన ఉదయిని ఛత్తీస్గఢ్ ప్రభుత్వం కాల్చి చంపింది ఐతెలంగాణ ప్రభుత్వం మాత్రం ఆరోగ్యం క్షీణించిన వారిని బొజ్జగించి బతుకు పై ఆశ కల్పించి జనజీవన స్రవంతిలోకి రప్పించడానికి తిరిగి జీవితంలో కొత్త లైఫ్ ను అనుభవించడానికి వీలుగా వారిపై ఉన్న రివార్డును వారికి అందిస్తున్నారు. మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు రాష్ట్ర కమిటీ నాయకులు ఇద్దరు కేంద్ర నాయకులు ఒకేసారి లొంగుబాటుకు రావడం తెలంగాణ పోలీసులు సాధించిన గొప్ప విజయంగా చెప్పుకుంటున్నారు ..ఇదే సమయంలో తెలంగాణ పోలీసులు తెలంగాణ ముఖ్యమంత్రి తుపాకిని ,నెత్తుటి కాల్వలను నమ్ముకోకుండా లొంగబాటు పైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించినతో ఏకకాలంలో తెలంగాణకు పెద్ద ఎత్తున నక్సలైట్లు వచ్చి లొంగిపోతున్నారు .ఇందులో మానవతావాదులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా డిజిపి శివధర్ రెడ్డిని అభినందిస్తున్నారు. శవాలుగా మార్చి కర్రల కట్టడం కంటే మనుషులుగా తీర్చిదిద్ది మళ్లీ ఈ సమాజంలో బతకడానికి వీలుగా అవకాశం కల్పించడం ఈ 50 ఏళ్ల కాలంలో తెలంగాణలో జరగలేదు అప్పుడున్న ముఖ్యమంత్రి అందరూ వరుస పెట్టి ఎన్కౌంటర్లు జరిపిన వారి ఇప్పటి ముఖ్యమంత్రి డిజిపి మాత్రం పూర్తిగా రక్తపాతానికి అవకాశం లేకుండా లొంగుబాటుకు పెద్దపీట వేయడం చరిత్రలో మైలురాయిగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు.

### సిపిఎస్ ఉద్యోగుల
## బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 23 :** తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగులకు రావలసిన వాయిదాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గటూర్ లో జరుగుతున్న పాఠశాల సముదాయ సమావేశంలో సోమవారం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నిరసన తెలిపారు.సిపిఎస్ ఉద్యోగులకు రావలసిన బకాయిల ను వాయిదాల రూపంలోచెల్లించడం బాధాకరమని ప్రభుత్వం సకాలంలో మొత్తం చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడంతో సుమారు 1200 కోట్లకు చేరిందని, దీనితో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నామని పేర్కొన్నారు.గత ఎన్నిక ల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశారు.ప్రతితరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఉచిత చేప పిల్లల పంపిణీకి బదులుగా
## నగదు బదిలీ చేయాలి

**మొదటి పేజీ తరువాయి....** వారే స్వయంగా చేప విత్తనం కొనుగోలు చేసుకొని సకాలంలో చెరువుల్లో పోసి పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 756 చెరువులు ఉండగా ఇప్పటి వరకు కేవలం 154 చెరువులకు మాత్రమే చేప పిల్ల పంపిణీ పూర్తి చేయకపోవడంతో ఆశించిన ప్రయోజనం పొందలేకపోతున్నారని, చేప విత్తనం పంపిణీ చేయబడిన మత్స్యకార సహకార సంఘాలకు చెరువులు, కుంటల ఎఫ్ఎల్ విస్తీర్ణానికి అనుగుణంగా నగదు బదిలీ చేయాలని, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు లేని గ్రామాల్లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటు చేయాలని లేఖలో పేర్కొన్నారు.ఉచిత చేప పిల్లల పంపిణీకి బదులుగా నగదు బదిలీ చేయాలి.

## 15వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

**చురకలు ప్రతినిధి కోరుట్ల ఫిబ్రవరి 23 :-** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని 15వ వార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పారిశుధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది వార్డులోని పలు కాలనీల్లో మురికి కాలువలను శుభ్రం చేశారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించారు. రహదారులను శుభ్రం చేయించారు. పారిశుద్ధ్య పనులను బీజేపీ నాయకులు అరిగెల రాకేష్ పర్యవేక్షణ చేశారు. వార్డును పరిశుభ్రంగా ఉంచడానికి నిరంతరం అవసరమైన కృషి చేస్తామని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**
అంచనాతో ప్రతిపాదనలు సమర్పించామని వెల్లడించారు. వెల్గటూర్ వంతెనపై విద్యుత్ స్తంభాల మార్పు అనంతరం రోడ్డు భద్రత పనులు చేపడతామని అధికారులు తెలిపారు. గొల్లపల్లి బైపాస్ రోడ్డులో భవాని బార్ సమీపంలో గుంతలు పూడ్చే పనులను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు పక్కన పెరిగిన పొదలు, చెట్టు కొమ్మలను తొలగించాలని ఇంజినీరింగ్, మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు దారితీసే కట్టింగ్ ప్రాంతాల్లో మొరం లేదా గ్రావెల్తో పూడ్చాలని ఆదేశించారు. ఎన్ హెచ్-63, ఎన్ హెచ్-563 రహదారులపై బ్లాక్ స్పాట్లను సమీక్షించారు. ఎన్ హెచ్-63పై 27 ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. ఎన్హెచ్-563లో 15 ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అవసరమైన చోట సైన్ బోర్డులు తక్షణం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కోరుట్ల పట్టణంలో పాఠశాల జోన్లు, ముఖ్య కూడళ్ల వద్ద రంబుల్ స్ట్రిప్స్ అవసరమని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. మెట్పల్లిలో ఆరపేట వై-జంక్షన్, పాత బస్టాండ్ వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. పోలీసు శాఖ గుర్తించిన అదనపు ప్రమాద ప్రాంతాల్లో తక్షణ రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాలను తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో రోడ్డు భద్రత విషయంలో అన్నిరకాల చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అధికారులు తమ తమ శాఖల ద్వారా చర్యలు చేపట్టి నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. యాదృచ్ఛిక వాహన తనిఖీలు నిర్వహిస్తూ, అవసరమైన కేసులను ఆర్టీఓకు పంపిస్తూ లైసెన్సు రద్దు చర్యలు చేపడుతున్నామన్నారు. హెల్మెట్ ధారణపై కఠిన అమలు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

### -జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 23 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

### -కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 23:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 36 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జగిత్యాల, కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మానవత్వం చాటిన

# వెల్గటూర్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు



**చురకలు విలేఖరి, వెల్గటూర్ ఫిబ్రవరి 23:** విద్యా బుద్దులు నేర్పించడమే కాదు పేద విద్యార్థులు ఆర్థిక పరంగా ఇబ్బందులుపడే అత్య వసర పరిస్థితిలో సహాయం అందించి అండగా నిలుస్తామని వెల్గటూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నిరూపిం చారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మం డల కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని జెస్సీ అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై, పరి స్థితి విషమంగా మారడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేద కుటుంబం కావడంతో చికిత్స చేయించేందుకు తగిన ఆర్థిక స్తోమత లేక ఇబ్బందు లు పడుతున్న విషయం తెలియగా సీనియర్ స్కూల్ అసిస్టెంట్ పద్మలత తమ వాట్సప్ గ్రూప్ లో పోస్ట్ చేశారు. దీనికి స్పందించిన ఉపాధ్యా యులు ప్రధానోపాధ్యాయు లు చిప్ప నందయ్య సూచన మేరకు విద్యార్థి జెస్సీ కుటుంబానికి రూ, 51,500ల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వీరిలో గణితం స్కూల్ అసిస్టెంట్ కొండల్ రెడ్డి రూ.10వేలు అధిక మొత్తంలో తన విరాళాన్ని అందించగా, మిగతాఉపాధ్యాయులు తమ కు తోచిన విరాళాలు అందించి ఉదారత చాటి సామాజిక బాధ్యతను నెరవేర్చుకున్నారు. ఆపదలోనున్న తమ పాఠశాల పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించి ఉదారత చాటిన ఉపాధ్యాయ బృందాన్ని పలువురు అభినందించారు.

### పెండింగ్ డీఏ వాయిదాల

## బకాయిలను వెంటనే చెల్లించాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 23:** తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డిఏ వాయిదాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలో చెల్లించడం బాధాకరమని, ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వల్ల వాయిదాల ద్వారా రావలసిన మొత్తం సుమారు 1200 కోట్లకు చేరడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న 700 కోట్ల నిధులలో భాగంగా ఫిబ్రవరి నెల తప్పనిసరిగా సీపీఎస్ బకాయిల కోసం కేటాయించాలని కోరారు. అలాగే గత ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని ( ఓపిఎస్ ) అమలు చేయాలని కోరారు. గోవర్ధన ప్రసాద్,జకిలేటి శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, ప్రవీణ్, ఉమేశ్, మురళి, మునీందర్, రాజు, శ్రవణ్, నవీన్, రేఖ పాల్గొన్నారు.

### రంజాన్ మాసం

## దైవ ప్రాప్తి పొందడానికి ఉత్తమ సమయం




**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఫిబ్రవరి 23 :-** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కోరుట్ల పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, బీడీ లిఫ్స్ కాంట్రాక్టర్ ఎం.ఏ. రావుఫ్ తన నివాసంలో ఘనంగా ఇఫ్తార్ విందు, భోజనంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని ప్రముఖులు, యువజన సంఘాల ప్రతినిధులు, మత పెద్దలు, సామాన్య ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రంజాన్ మాసంలో రోజా పాటించడం ద్వారా మనుషులు తమలోని చెడు అలవాట్లను విడిచిపెట్టి సన్మార్గంలో నడవాలని సూచించారు. తెలియక చేసిన పాపాలకు పశ్చాత్తాపంతో అల్లాహ్ క్షమాపణ కోరేందుకు ఈ పవిత్ర మాసం అత్యుత్తమ సమయమని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మౌలానా మజార్ ఖాస్మీ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) బోధించిన మార్గాన్ని ప్రతి ముస్లిం అనుసరించాలని అన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఖురాన్ పవిత్ర గ్రంథాన్ని ఎక్కువగా పఠించడంతో పాటు "అస్తగ్ఫిరుల్లాహ్" వంటి ప్రార్థనలు అధికంగా చేస్తారని తెలిపారు. వీటి ద్వారా మనలోని చెడు గుణాలు తొలగి, మంచి గుణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు.

## న్యాయ సేవల సమాచారం తెలుసుకోండి

### సీనియర్ న్యాయ వాది హరి అశోక్ కుమార్



**చురకలు విలేకరి , జగిత్యాల, ఫిబ్రవరి 23 :** న్యాయ వ్యవస్థ లో న్యాయసేవలకు సంబందించిన సమా చారం కక్షిదారులతో పాటు సాధారణ పౌరులకు అందుబాటులో ఉండేలా కేంద్రప్రభుత్వం ఈ -కోర్టు యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆ యాప్ వివరాలను సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు సీనియర్ న్యాయ వాది హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. అలాగే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలను సైతం ఈ యాప్ ద్వారా పొందే వీలుంది. కేసుకు సంబందించిన సి. ఎన్.ఆర్,ఎఫ్. ఐ. ఆర్ సంఖ్య ల ఆధారంగా కేసుల వివరాలు తెలుసుకో వచ్చు. కేసుకు సంబందించిన సాఫ్ట్ కాపీని సైతం డౌన్లోడ్ చేసుకోవచ్చు. న్యాయమూర్తులు విచారించే కేసుల వివరాలకు సంబందించిన 30రోజుల సమాచారం ఇందులో అందుబాటులో ఉంటుందని, దీంతోపాటు ఈ -పే అప్షన్ ద్వారా చాలాన్లు సైతం చెల్లించే వీలుందని సమాచారం కోసం హరి అశోక్ కుమార్ వివరించారు.

## ఎంపీని కలిసిన నూతన కౌన్సిలర్లు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 23 :** మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన జగిత్యాల నియోజకవర్గ జగిత్యాల, రాయికల్ పట్టణ కౌన్సిలర్లు సోమవారం నిజామాబాద్ ఎంపి దర్మపురి అరవింద్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి తో కలిసి హైదరాబాద్ లో వారి నివాసంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, కౌన్సిలర్లు కల్లెడ ధర్మపురి, వేముల శ్రీనివాస్, నిమ్మల నాగరాజు,కొక్కు అనిత, సిరిపురం శ్రీలత - శ్రీనివాస్, గట్టి పెల్లి జ్ఞానేశ్వర్, కునారపు మానస - భూమేశ్, తోపారపు ప్రశాంతి - సురేశ్, పుర్రె శ్రీధర్, వేముల మౌనిక - రాము తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ అరవ లక్ష్మికి సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 23 :** జగిత్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్ గా ఎన్నికైన అరవ లక్ష్మి ఏసిఎస్ రాజును సోమవారం టిడిపి సీనియర్ నాయకులు ఇట్టె ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే కాలంలో కౌన్సిలర్ గా వార్డు ప్రజలకు, పట్టణ ప్రజలను విశేషమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుంటాల కిషన్, కస్తూరి రాజు, దోనకంటి రాజేశ్వర్ రావు, బాలు, దుబ్బరాజం తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్టు

### -4 మొక్కలు స్వాధీనం

**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 23 :** మల్లాపూర్ గ్రామ శివారులో ఓ వ్యక్తి గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్టు చేసి 4 మొక్కలను స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ గ్రామ శివారులోని కనుక సోమేశ్వర పౌల్ట్రీ ఫామ్ పక్కన గల ఖాళీ స్థలంలోని మొక్కజొన్న చెట్ల మధ్య నిషేదిత గంజాయిని అదిలాబాద్ జిల్లా పిప్పల్ దరి గ్రామానికి చెందిన ఆత్రం లక్ష్మణ్ గత 8 నెలల నుండి నల్ల నారాయణ రెడ్డికి సంబంధించిన పౌల్ట్రీ ఫామ్ లో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో తన గ్రామంలో గంజాయికి అలవాటు పడ్డ అతను గంజాయి అమ్మడానికి గంజాయి విత్తనాలను తెచ్చుకొని సాగు చేస్తున్నాడు. నాలుగు మొక్కలను స్వాధీనం చేసుకొని ఆయన పై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రైతులకు అవగాహన సదస్సు



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 23:** మండలంలోని గుండంపల్లి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సును సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ ఆహార భద్రత మిషన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌమ్య మొక్కజొన్నలో అధిక దిగుబడులు సాధించడానికి చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ఆయిల్ ఫామ్ పంటల సాగుపై ఏరియా మేనేజర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ సబ్సిడీతో పాటు పంటసాగు దిగుబడి అంశాలను రైతులకు తెలియజేసి సబ్సిడీ మొక్కల కోసం అధార్ కార్డు, బ్యాంక్ పాస్బుక్, పట్టాదారుపాస్ బుక్ దరఖాస్తులను హర్టికల్చర్ అధికారి శ్రీలత అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి లావణ్య, ఏఈవోలు గజానంద్, సర్పంచ్ డప్పు పద్మ, నర్సయ్య, వ్యవసాయమార్కెట్ చైర్మన్ పుష్పలత, నర్సయ్య కార్యదర్శి నారాయణరెడ్డి, రైతులు నర్సయ్య, గంగాధర్, మల్లేశ్, వేణు, సంతోష్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా ముందుకు సాగాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 23 :** జగిత్యాల జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా ప్రతి సభ్యురాలు ముందుకు సాగాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి. విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో మహిళా కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశాన్ని జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్క లంబ సూచనల మేరకు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆదేశాల మేరకు నిర్వహించగా ఈ సమావేశానికి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర బాధ్యురాలు అపర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు.

# పక్కదారిపట్టిన వెల్గటూర్ గ్రామ సభ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 23:** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ పాతపనుల నిర్వాహణ విషయంలో ప్రశ్నలు లేవనెత్తడంతో అసలు సమస్యలు పక్కదారిపట్టి వాగ్వివాదాలతో రాసాబాసాగ మారింది.సోమవారం సర్పంచ్ బండ మీది కవిత అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. మొదట సమావేశంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామంలో జరిగిన పనులు,పలు అంశాలను చదివి వినిపించారు. గ్రామంలో పలు బోర్లు బావులు రిపేర్ లో ఉన్న విషయాన్ని ప్రజలు సభ దృష్టికి తీసుకురాగా,సర్పంచ్ భర్త గోపి జోక్యం చేసుకొని గ్రామంలో కొన్ని చోట్ల వేసిన బోర్లు లేవని అలాగే వాటి పైపులు,వైర్లు లేవనడంతో కాసేపు సభలో గందరగోళం చోటు చేసుకొంది. మాజీ ఎంపిటిసి భర్త పెద్దూరి భరత్ కుమార్ మాట్లాడుతూ,ఎస్సి మాల కాలనీలో సుమారు రూ.లక్ష యాభై వేల నిధులతో వేసిన బోర్ ను నూతనంగా ఇల్లు నిర్మించిన ఓ యజమాని ఆ బోరును మట్టితో నింపారని ఈ విషయంలో పంచాయతీ సెక్రటరీకి పిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. పాత గ్రామ పంచాయితీ భవనాన్ని గ్రామ సభ తీర్మానం లేకుండా గ్రంథాలయఏర్పాటుకు ఎలా ప్రపోజ్ చేయడాన్ని తప్పుపట్టారు. సర్పంచ్ కు సమాచారం ఇవ్వకుండా గ్రామంలో హైమాస్ లైట్స్ ఏర్పాటు నిర్ణయం పట్ల సర్పంచ్ భర్త గోపి ఆరోపించారు.దీంతో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్ మాట్లాడుతూ గత పంచా యతీ తీర్మాణం ప్రకారమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు.మాజీ సర్పంచ్ మురళీ గౌడ్,ప్రస్తుత సర్పంచ్ భర్త గోపి మధ్య కొంత వాగ్వివాదం చోటుచేసుకోవడంతో పలు వురు గ్రామస్థులు జోక్యం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా గ్రామసభ జరగాలని,కక్ష పూరిత ధోరణతో కాదనడంతో గొడవ సద్దుమణిగింది. వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని గ్రామంలో మంచినీటి సమస్య తలెత్త కుండ చర్యలు చేపట్టాలని, సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ లూజ్ వైర్లు, పలు సమస్యలపరిష్కారం కోసం గ్రామసభ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు గంధ్ర ప్రతాప్ రావు,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేసవిలో డిమాండ్‌కు అనుగుణంగా నిరంతర విద్యుత్ సరఫరా



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 23 :** వేసవిలో డిమాండ్ కు అనుగుణంగా నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామని జగిత్యాల ఎస్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్పీడీసియల్ పరిధిలో విద్యుత్ డిమాండ్ గత ఏడాది మార్చి నెలలో 5,816 మెగావాట్లు ఉండగా, ఈ సంవత్సరం ఫిబ్రవరి 21 నాటికి 5,904 మెగావాట్లకు చేరిందని తెలిపారు. రాబోయే వేసవిలో పీక్ డిమాండ్ ఎంత పెరిగినా దానికి అనుగుణంగా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని వెల్లడించారు.వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రాంతాల్లో లోడ్ పెరుగుదల అంచనాల మేరకు ఓవర్లోడ్ అవుతున్న పంపిణీ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని 45 పెంచినట్లు తెలిపారు. అదనంగా పలు 96 కొత్త పంపిణీ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన చోట్ల 9 పవర్ ట్రాన్స్ ఫార్మర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. అలాగే 2 కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు, అవసరమైన ప్రాంతాల్లో 17 కొత్త బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపరిచేందుకు 14 33/11 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. వేసవికాలంలో వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని స్థాయిల్లో ముందస్తు చర్యలు పూర్తిచేసినట్లు తెలిపారు. ఎటువంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో కంకణబద్ధంగా పనిచేస్తున్నారన్నారు.

# కోరుట్లలో రోడ్డు ప్రమాదం యువకుడు మృతి




**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఫిబ్రవరి,23,::--** కోరుట్ల పట్టణం సుభాష్ రోడ్‌కు చెందిన నల్లూరి నరేష్ (24), తండ్రి ఆనంద్, కులం: సన్నాయిల, డెకరేషన్ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు.తెల్లవారుజామున సుమారు 1:30 గంటల సమయంలో తన స్నేహితుడి బైక్‌పై మెట్ పల్లి పట్టణంలో ఒక ఫంక్షన్‌కు డెకరేషన్ పని నిమిత్తం బయలుదేరాడు.సుమారు 2 గంటల సమయంలో కోరుట్ల ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ క్రాస్ రోడ్ వద్దకు చేరుకునేసరికి జాతీయ రహదారిపై ఎలాంటి సిగ్నల్స్ లేదా హెచ్చరికలు ఇవ్వకుండా, సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా ఒక లారీని డ్రైవర్ నిర్లక్ష్యంగా రహదారిపై ఆపినట్లు తెలిసింది.ఆ లారీని గమనించలేక నరేష్ వెనుక నుండి ఢీకొనడంతో అతని తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.లారీ డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లి నల్లూరి యమున ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బ్రహ్మోత్సవాలకు పిఎస్ఆర్, పివిఆర్‌లకు ఆహ్వానం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 23:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గుట్టపై స్వయంభూ గా వెలసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 27 నుండి మార్చి 04 వరకు జరిగే జాతర ఉత్సవాల్లో పాల్గొనాల ని కోరుతూ వెల్గటూర్ మాజీ ఎంపీపీ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు, కిషన్ రావుపేట మాజీ సర్పంచ్ పొనుగోటి విజయ రంగారావులను సోమవారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకం గా ఆలయ కమిటీ నిర్వాహకులు కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ రావుపేట గ్రామ సర్పంచ్ కుమ్మరి సునీత వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, కోటి లింగాల ఆలయ చైర్మన్ పూదరి రమేష్,భోగ ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.

# తురకకాశ ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందించాలి

**-పాలకులు మారిన తురకకాశ ముస్లింల బ్రతుకు మారడం లేదు**
**-సుత్తే, శానంతో వాళ్లు ఇంకెన్నాళ్లు జీవనం గడపాలి**
**-కంప్రెషర్లు, ట్రాక్టర్లు, గూడ్స్ వాహనాలు సబ్సిడీపై అందించి వారిని ఆదుకోవాలి**
**-జమియతుల్ ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ డిమాండ్**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్ ఫిబ్రవరి 23 :** దశాబ్దాలు గడుస్తున్నా, తెలంగాణ రాష్ట్రంలో పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా.. సంచార జీవులుగా పరిగణించబడే తురక కాశ ముస్లింల జీవన ప్రమాణాలు మాత్రం మారడం లేదని, ప్రభుత్వం అందించే వెయ్యి రూపాయల టూల్ కిట్, వారి జీవితాలను ఏమాత్రం మార్చబోదని జమీయతుల్ ఉల్లేమా జిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలలోని చేతివృత్తులకు అందిస్తున్న పథకాలను సంచార జీవులుగా ఉన్న ఈ తురక కాశ ముస్లింలకు వర్తింపజేయాలని కంప్రెషర్లు ట్రాక్టర్లు సబ్సిడీపై మినీ గూడ్స్ వాహనాలను అందించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. సుత్తి శానం వంటి టూల్ కిట్స్ ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటూoదని ఆరోపించారు. సబ్సిడీపై ఇచ్చే స్కూటీలతో వారికి ఏమాత్రం లాభం జరగదని చెప్పారు. గడచిన 25 సంవత్సరాలుగా తమ సంస్థ తరఫున తాను,ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు షేక్అబూబకర్ ఖాలీద్ కలిసి తురకకాశ ముస్లింల జీవన ప్రమాణాలను మార్చేందుకు అలు పెరగకుండా కృషి చేస్తున్నామన్నారు. తురక కాశ ముస్లిం యువకులకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఉన్నత విద్య చదువులను ప్రోత్సహించి, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా డ్రైవింగ్,హోటల్ మేనేజ్మెంట్ వంటి కోర్సులను చదివే విధంగా ప్రోత్సహించామన్నారు.వృత్తివిద్య కోర్సులతోపాటు ఇస్లామిక్ విద్యను సైతం అందించడంలో గత 25 సంవత్సరాలుగా తాము విశేషంగా కృషి చేసినట్లు చెప్పారు.విద్యకు దూరమై, బండ కొడుతూ,రెక్కల కష్టాన్ని నమ్ముకొని జీవిస్తున్న తురక ముస్లింలను సంచార జీవులుగా రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని,దళిత, గిరిజనుల మాదిరిగా వీరికి కాంప్రెషర్లు ట్రాక్టర్లు మినీ గూడ్స్ వాహనాలు సబ్సిడీపై అందించాలని కోరారు.అప్పుడే వీరి జీవన ప్రమాణాలు,ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయన్నారు.ప్రభుత్వాలు మారుతున్న తురకకాశ ముస్లింలను పాలకులు పట్టించుకోవడంలో,వీరి కాలనీలను మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడంలో వీరికి పూర్తిస్థాయిలో విద్యను అందించడంలో, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.టూల్ కిట్స్ వంటి పథకాలను మార్చి,సబ్సిడీపై గూడ్స్ వాహనాలు అందించే పథకాలను ప్రవేశ పెట్టే విధంగా ప్రభుత్వం పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గంబీరావుపేటలో విలీనం చేయవద్దు

**-దేశాయ్ బ్రదర్స్ బీడీ సెంటర్ తరలింపు ఆలోచన నిలిపివేయాలి**
**-తెలంగాణా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ విజ్ఞాప్తి**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 23 :** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట్ మండల కేంద్రంలో దేశాయ్ బ్రదర్స్ బీడీసెంటర్ తరలింపు ఆలోచన నిలిపివేయాలని గంబీరావుపేటలోని విలీనం చేయవద్దని, మేనేజర్‌కు తెలంగాణా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు మేనేజర్‌కు విజ్ఞాపనా పత్రం ఇవ్వడం జరిగింది.30 మంది వరకు టేకేదార్లు, వర్కర్లు,7గురు ప్యాకర్లు,4గురు శేఖర్లు, గుమస్తా,బట్టీవాలా వున్నా సెంటర్ ను తొలగించడం మూలంగా కార్మికులు రవాణా ఖర్చులు అధికమౌతాయనీ, పని భద్రత ఉండదని కావున తక్షణమే తరలింపు ఆలోచన మానుకొని వేరే చోట ఎల్లారెడ్డిపేట్ లోనే ఉండేలా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణా రాష్ట్ర బీడీ కార్మిక సంఘశీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. వి. అనసూర్య,జిల్లా గౌరవ అధ్యక్షులు కడారి.రాములు,ప్రధాన కార్యదర్శి అజ్జ. వేణు, జిల్లా నాయకులు సుంకణపెల్లి. శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ దర్గాను కూల్చివేయడం హేయమైన చర్య

**-వక్ఫ్ బోర్డు చైర్మన్ సొంత జిల్లాలో దర్గా తొలగించిన స్పందించకపోవడం అమానుషం**
**-కూల్చివేసిన చోటనే దర్గాను తిరిగి పునర్నిర్మాణం చేపట్టాలి**
**-పోలీస్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఎంపీజే జిల్లా అధ్యక్షుడు సాజిద్ ఖాన్**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్ ఫిబ్రవరి 23 :** హిందూ ముస్లింల ఐక్యతకు చిహ్నమైన 400 సంవత్సరాల చరిత్ర కలిగిన వేములవాడ ఆలయం లోని దర్గాను రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేసి హిందూ ముస్లింల మనోభావాలను దెబ్బతీసిందని కూల్చివేసిన చోట దర్గాను తిరిగి పునర్ నిర్మాణం చేపట్టాలని ఎంపీజే కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాజిద్ ఖాన్ డిమాండ్ చేశారు.దర్గా కూల్చివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంకు వినతి పత్రం అంద జేశారు.వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ సొంత జిల్లాలో చరిత్ర కలిగిన దర్గాను కూల్చివేసి తొలగించడంపై,వక్ఫ్ బోర్డు చైర్మన్ ఇప్పటికీ స్పందించ కపోవడం సరికాదన్నారు.దర్గాను కూల్చివేసి తొలగించడం హేయమైన చర్యగా అభివర్ణించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో మసీదులు దర్గాలు కూల్చివేతకు గురవడం అన్యాయమన్నారు. గడచిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు ఎక్కడ జరగలేదన్నారు. భిన్నత్వంలో ఐక్యతను సూచించే “గంగా-జముని తెహజీబ్”కోసం భారతదేశం చాలా కాలంగా గుర్తింపు పొందిందని ,విభిన్న విశ్వాసాల ప్రజలు పరస్పర సోదరభావంతో కలిసి జీవిస్తున్నా రన్నారు. వేములవాడలోని ఆలయం, దర్గా మధ్య ఉన్న దీర్ఘకాల అనుబంధం హిందూ-ముస్లిం ఐక్యత, శాంతియుత సహజీవనానికి ఉదాహరణగా పేర్కొన్నారు.కొన్ని రాజ్యాంగేతర శక్తులు,దురుద్దేశాలతో వ్యవహరిస్తూ,శాంతియుత వాతావరణాన్ని భంగపరచడానికి, హిందూ ముస్లింల మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.దర్గా కూల్చి వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కూల్చి వేసిన దరఖాస్తు స్థానంలోనే తిరిగి పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎంపీజే నాయకులు వసీముద్దీన్ అహ్మద్, ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.




# బాలున్ని కొట్టిన అంగన్వాడి టీచర్ను అరెస్టు చేయాలి

**-ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి డిమాండ్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 23 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కొంపెల్లి విధ్వాన్స్ (3) అనే విద్యార్థి అను అతన్ని వెంకటాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ సల్వాజి రాణి అకారణంగా కొట్టగా చేతులకు మరియు కన్నుపైన కన్నులు పోయే విధంగా కొట్టడం జరిగిందని పది రోజులకు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేశారు.ఆకారణంగా దళిత బాలున్ని కొట్టిన ఆమేపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని అడిగినప్పుడు పోలీసులు ఎంక్వయిరీ చేస్తున్నామని చెప్పినారు.వెంకటాపూర్గ్రామానికి బాలుని తల్లి కొంపెల్లి లక్ష్మి విజయ్‌కుమార్‌లు తన కుమారుడు విధ్వంసును అకారణంగా కొట్టిందని అంగన్వాడీ టీచర్ సల్వాజీ రానిపై విచారణ జరిపి ఎస్సీ ఎస్టీ యాక్ట్ వర్తింపజేయాలనికోరడం జరిగింది ఎస్సై రాహుల్ రెడ్డి వెంటనే స్పందించి విచారణలో భాగంగా అన్ని ఆధారాలాను సేకరించి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది.అంత దుర్మార్గంగా చిన్నపిల్లవాణ్ణి కారణంగా కొట్టిన అంగన్వాడి టీచర్‌ను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేస్తున్నాం.సంఘటన ఉన్నతమైన కుటుంబాల పిల్లల మీద జరిగితే ఒక్క రోజులోనే ఫేస్బుక్ చేసిచేసి జైలుకు పంపేవాళ్ళు కానీ ఇంత జరిగిన ఆ టీచర్ను అరెస్టు చేయకపోవడం మతలబు ఏంటిఅందుకని ఎస్పీని డిఎస్పీని ఎస్సైని రిక్వెస్ట్ చేస్తున్నాం.అంగన్వాడీ టీచర్ను అరెస్టు చేసి జైలుకు పంపాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ డిమాండ్ చేశారు.

# పాన్ షాపులో చోరి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 23 :** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని పాత బస్టాండులోని పాన్‌షాపులో గుర్తుతెలియని దొంగలు ఆదివారం రాత్రి చొరబడి సుమారు 6వేల రూపాయల నగదును ఎత్తి కెళ్ళి నట్టు పాన్ షాప్ యజమాని రాంచందర్‌నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌కు కూత వేటులో ఉన్న ఈ పాన్ షాపులో చోరి జరగటం విశేషం.

# గట్టు మల్లన్న గుడికి 10వేల విరాళం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 23 :** ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో గల గట్టు మల్లన్న ఆలయ అభివృద్ధి కోసం పదిర గ్రామానికి చెందిన ప్రముఖ రియల్టర్ కుంభాల సుధాకర్ రెడ్డి తన తండ్రి కీర్తిశేషులు కుంభాల లింగారెడ్డి స్మారకార్థం పది వేల రూపాయలు ఆలయ కమిటీకి విరాళం గా అందజేశారు.గతంలో ఇక్కడ ఆలయం వద్ద గ్రానైట్ మంటప నిర్మాణం కోసం సుధాకర్ రెడ్డి దంపతులు అందజేశారు.

# ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్

**-వ్యక్తి గత పూచీకత్తుపై విడుదల చేసిన పోలీసులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 23 :** అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాదులో నిరసన తెలుపుతారనే అనుమానంతో పోలీసులు ముందస్తూగా సోమవారం ఆశావర్కర్లను అదుపులోకి తీసుకున్నారు.అనంతరం పోలీసులు ఆశా కార్యకర్తలు గీతా శోభ సునంద,అనిత, దేవలక్ష్మి స్వప్న,లతా స్రవంతి రజిత,కవిత జ్యోతి,జోష్ణ,లావణ్యలను పోలీసులు వ్యక్తిగత పూచీ కత్తుపై విడుదల చేశారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణ**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 23 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# హత్య కేసులో నిందితుని అరెస్ట్




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 23 :** రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ కమిటీ హాల్ వద్ద జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తెలిపారు. సోమవారం రామగిరి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలియజేశారు. నిందితుడు బుర్ర కొమరయ్య ఏ రాజ కొమురయ్య సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి. బేగంపేట గ్రామంలో నివాసం ఉంటున్నాడు అని పేర్కొన్నారు. 2011వ సంవత్సరంలో నిండితుడి కొడుకు బుర్ర తిరుపతి గుండారం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు.అట్టి యాక్సిడెంట్ కారణం నిందితుడి బావ అయిన మొలుగూరి సత్తయ్య అతని అన్న మొలుగూరి కొమురయ్య వీరిద్దరి వలన నిందితుడు కొడుకు చనిపోయినాడు అని మనసులో తరచూ బాధపడుతూ వీరిద్దరిని ఎన్నటికైనా చంపాలని నిర్ణయించుకున్నాడు అని పేర్కొన్నారు. వీరిని చంపాలని అనుకున్న ప్రతిసారి ఇద్దరు ఎప్పుడూ ఒకేసారి కనబడక పోవడం జరిగింది అని తెలిపారు. గతంలో చాలా సార్లు నిందితుడి కొడుకు చనిపోయిన విషయంలో తరచు గొడవ పడుతూ చంపుతానని బాధితుల ను బెదిరించాడు. ఈనెల21రోజున బేగంపేట గ్రామం గౌడ కులానికి చెందిన బుర్ర కుమార్‌స్వామి అనునా అతని కూతురు వివాహానికి సెంటినరీ కాలనీ గల సింగరేణి కమ్యూనిటీ హాల్ నందు పెళ్లి జరుగుతుంది ఈ వివాహానికి కొమరయ్య సత్తయ్య ఇద్దరు తప్పకుండా వస్తారని ఆ సమయంలో వారిని కచ్చితంగా చంపాలని నిర్ణయించుకుని తన యొక్క పల్సర్ బైక్ పైన తన పెద్ద కూతురు ఎక్కించుకొని తన ఇంట్లోని కత్తిని తీసుకొని తను ముందుగా వేసుకున్న పథకం ప్రకారం తన కూతుర్ని పెళ్లి మండపం వద్ద దింపి ఫంక్షన్ హాల్ బయట వేచి ఉండగా మొలంగూరి సత్తయ్య మరియు అతని తమ్ముడు మూలంగురి కొమరయ్య ఇద్దరు కలిసి వారి కుటుంబ సభ్యులతో పెళ్లికి వచ్చినారు అని తెలిపారు. సరైన సమయం కోసం నేను ఎదురు చూస్తుండగా అందాజా ఒకటి 45 గంటలకి ములంగూర్ సత్తయ్య కొమురయ్యలు ఇద్దరు కమ్యూనిటీ నుండి బయటకు వచ్చే క్రమంలో గేటు వద్ద నిందితుడు వారికి వెనుబోవైపు నుండి వచ్చి అకస్మాత్తుగా మొలంగూరి సత్తయ్య పై తన దగ్గర గల కత్తితో దాడి చేసి అతనిని చంపడానికి ప్రయత్నం చేయగా అతను తన కుడి చేతితో అడ్డుకొనగా దానిపై దాదాపు రెండు మూడు సార్లు అతని చంపడానికి కుడి చేతి పై పొడిచినాడు. అతను తప్పించుకునగా అతని అన్న అయినా కొమురయ్య చాతిపై ఎడమవైపు రూము దగ్గర బలంగా పొడవడంతో ఆయన కింద పడిపోయినాడు.తర్వాత నిందితుడు తనని ఎవరైనా పట్టుకుంటారని భయపడి పల్సర్ బండి పై కత్తి తీసుకుని అక్కడి నుండి పారిపోయినాడు.నేరాస్తుని పట్టుకోవడం లో చాక చక్యంగా వ్యవహరించిన గోధవారిఖని టు టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ నక్క ప్రసాద్ రావు, రామగిరి పోలీస్ స్టేషన్ టి.శ్రీనివాస్ మరియు కానిస్టేబుల్లు బి.రాజ్ కుమార్, అశోక్ లను గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అబినందిచారు.

# త్వరలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 23 :** కమాన్‌పూర్ మండలం లో రొంపి కుంట గ్రామంలో త్వరలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరుగుతుందని అంబేద్కర్ సంఘ నాయకులు తెలిపారు.గతనెల గణతంత్ర దినోత్సవం రోజున అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ నిర్వహిం చడం జరిగిందని తెలిపారు. ప్రతిష్టాపన చేయనున్న అంబేద్కర్ విగ్రహాన్ని ప్రముఖ సింగరేణి కాంట్రాక్టర్ గుమ్మడి అంజయ్య 60 వేల రూపాయలతో కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు.అంజయ్య సొంత ఖర్చులతో అంబేద్కర్ విగ్రహాన్ని సంఘం నాయకులకు అందజేశారు. అంబేద్కర్ విగ్రహ అందజేసిన అంజయ్యకు అంబేద్కర్ సంఘం నాయకులు కృతజ్ఞత తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గౌర అధ్యక్షుడు పులిపాక మొండయ్య, అధ్యక్షుడు పులిపాక శంకరయ్య, ప్రధాన కార్యదర్శి గొట్టే నరసయ్య, ఉపాధ్యక్షుడు పులిపాక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 23 : పరిసరాల పరిశుభ్రత అందరు బాధ్యత అని రామగిరి మండ లం కలోచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. మండలం కల్వచర్ల గ్రామంలో చీమలచెరువు చిన్న వాగు మోరి చెత్త చెదారం మరియు చెట్లు మొలిచి వృక్షాలుగా పిచ్చిమొక్కలు తోలగించి న్నట్లు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ రైతులు,ప్రజలు నిరు రావటం లేదని,వృక్షాలు,పిచ్చి మొక్కల కారణంగా నీళ్లు వెళ్లడం లేని,స్థానిక ప్రజలు,రైతులు దృష్టికి తీసుకు వెంటనె జెసిబి సహాయంతో పిచ్చి మొక్కలను తీపించి కాలువ పూడికను తించాటం జరిగిందని,తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంపీఓ సమ్మిరెడ్డి,పిఆర్ఏ ఈ వరలక్ష్మి, కార్యదర్శి శ్రీధర్ పనులను ప్రజలు, రైతులు ఉన్నారు.

# స్వీట్లు పంపిణీ చేసిన కౌన్సిలర్




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 23 :** మంథని మున్సిపల్ సిబ్బంది కి స్వీట్స్ బోయిన్ పేట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతికుమార అందజేశారు. నూతనంగా ఎన్నికైన మంథని పాలక వర్గానికి అందరికి మున్సిపల్ సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.సన్మానం అనంతరం మున్సిపల్ సిబ్బంది అందరికి క్రాంతికుమార్ దంపతులు కలిసి తమ స్వంత ఖర్చులతో స్వీట్ బాక్స్‌లను అందించారు.ఈ కార్యక్రమానికి ఉద్దెశించి శ్రీలత క్రాంతికుమార్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా బోయిన్ పేట్ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

# 8,9 వార్డులలో బోర్‌వెల్ పంపు సెట్ల ప్రారంభము



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 23 :** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామములో 8,9వార్డుల్లో ప్రజలకు త్రాగునీరు అందించేందుకు బోర్ వెల్ పంపు సెట్టును గ్రామసర్పంచ్ బాలరాజు నర్సగౌడ్ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడ్డు రాజు పంచాయతీ కార్యదర్శి కృష్ణ వార్డ్ సభ్యులు శ్రీనివాస్ నాయకులు బాల్చందర్ యాదవ్ అబ్బగోని ఎల్లాగౌడ్ ఏలుసాని పాపిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు సర్పంచ్ ఉప సర్పంచ్లకు 8, 9వార్డుల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళల రక్షణకై ప్రత్యేక చట్టాలు

**- మహిళ సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ దయ అరుణ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 23 :** మహిళల రక్షణ కై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చాయని వాటి పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ దయ అరుణ అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సర్పంచ్ లకు రెండో విడత శిక్షణ లో బాగంగా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దయ అరుణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారంను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 181, 14567,155326,15100ల గురించి నూతన సర్పంచ్‌లకు వివరించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ సతీష్,అధికారులు పాల్గొన్నారు.

# పసికందును చంపిన దుర్మార్గులను ఉరితీయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 23 :** పసికందును చంపిన వారిని కఠినంగా శిక్షించాలి అని పెద్దపెల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య మరియు విద్యార్థి విభాగం నాయకుడు బండి రంజిత్ డిమాండ్ చేశారు.నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరుగుతున్న మల్లన్న జాతరలో దైవదర్శనానికి వచ్చిన రజక కుటుంబాన్ని భాషలాడుతూ విచక్షణ రహితంగా కొట్టి లోకం చూడని చిన్న పసికందును చంపిన అగ్రకుల అహంకార దుర్మార్గ చర్యను ఖండించారు.పెద్దపెల్లి జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా దైవదర్శనానికి వచ్చిన రజక కుటుంబం పై కుల వివక్షత చూపుతూ విచక్షణ రహితంగా కుటుంబాన్ని కొట్టి గుళ్లో నుంచి నెట్టేసి అవమానించడమే కాకుండా ఆడబిడ్డ చేతుల్లో ఉన్న చిన్న పసికందును కనీసం లోకం చూడని పసిబిడ్డ అని చూడకుండా మానవత్వం మరిచి అగ్రకుల అహంకారంతో దుర్మార్గంగా కాలుతో తన్ని చంపిన దుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న పెద్దపెల్లి జిల్లా రజక సంఘం విద్యార్థి విభాగం నాయకుడు బండి రంజిత్ మరియు పెద్దపెల్లి జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్ సంయుక్త కొత్తపెల్లి రాయమల్లు రామగిరి మండల అధ్యక్షులు తిరుమల రాజయ్య సెంటినరీ కాలనీ రజక సంఘం అధ్యక్షులు పున్నం సమ్మయ్య కార్యదర్శి బండి మొండయ్య రత్నాపూర్ వార్డ్ మెంబర్ ఉన్న మనితేజ అల్వాల రాజు కొల్లూరి రాములు కొదురుపాక భీమయ్య దురిశెట్టి రవి, ధర్మల భూమయ్య ధర్మల శీను బండి ఓదేలు దురిశెట్టి విజయసాగరు తదితరులు పాల్గొన్నారు.

## సోల్జర్స్‌కు గన్ను,స్టూడెంట్స్‌కు పెన్ను



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 23 :** సోల్జర్స్‌కు గన్ను స్టూడెంట్స్ కు పెన్ను అనే ఉత్తేజకర నినాదంతో తెలంగాణ శ్రీనివాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సరస్వతీ కటాక్షం పెన్నుల పంపిణీ సోమవారం వెల్గటూర్  మండలంలోవివిధ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థి చేతిలోని పెన్ను అతని భవిష్యత్తుకు ఆయుధమన్న సందేశంతో చేపట్టిన ఈ మహా యజ్ఞం పరీక్షల దశలో విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందించడంతోపాటు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని విద్యాసేవ సమాజాభివృద్ధికి పునాది అని ఆత్మవిశ్వాసంతో ఈకార్యక్రమాన్ని శ్రీనివాసులసేవా సంస్థ విస్తృత పరిచింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి ప్రభాకర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సుడా అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షా సమావేశం

**-నాణ్యతతో పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచన**

**-సుందరీకరణకు అధిక ప్రాధాన్యం**

**-సుడా వైస్ ఛైర్మన్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సమీక్షా సమావేశం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 23 :** సుడా అభివృద్ధి పనులు నగర మరియు పరిసర ప్రాంతాల సుందరీకరణ పనులుతదితర అంశాలపై సుడా వైస్‌చైర్మన్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి సుడాచైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఇప్పటి వరకు టెండర్ ప్రక్రియ పూర్తయి పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే త్వరితగతిన పూర్తి చేయాలని నగరంతో పాటు పరిసర గ్రామాల ప్రధాన రహదారులు జంక్షన్లు డివైడర్ల సుందరీకరణకు అధిక ప్రాధాన్యతనిస్తూ పనులకు రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు.టెండర్ ప్రక్రియ పూర్తయిన వర్టికల్ గార్డెన్లు,జంక్షన్ల సుందరీకరణ మరియు పార్కుల పనులు ప్రారంభించాలని సూచించారు. ఐడిఎస్ఎంటీలో బ్యాలెన్స్ పనులు వారం రోజులలో పూర్తి చేయాలని ఫుడ్ కోర్టు పనుల శంకుస్థాపనకు అన్ని ఏర్పాట్లు చేయాలని డివైడర్ల మధ్యన పాట్స్ ఏర్పాటు చేసి వాటిలో రకరకాల పూల మొక్కలతో సుందరీకరణ చేయాలని నిర్ణయించారు.ఎన్టిఆర్ విగ్రహం కూడలితో పాటు నూతనంగా జంక్షన్ల సుందరీకరణకు రూపకల్పన చేయాలని అధికారులకు సూచించారు. పనులు నడుస్తున్న రాజీవ్‌చౌక్, యూనివర్సిటీ ముందు జ్యోతిబా పూలే జంక్షన్ వెంటనే పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ శివానంద్,డిఈ ఏ.రాజేంద్ర ప్రసాద్,ఏఈలు పి.సతీష్,టి.సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్ అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భూలక్ష్మి మహాలక్ష్మి బ్రహ్మోత్సవాలు



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 23 :** వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో భూలక్ష్మి,మహాలక్ష్మి,పోచమ్మ దేవతల ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.సోమవారం నాటి రెండో రోజు వేడుకల్లో భాగంగా అర్చకులు నరసింహచార్యుల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యహవాచనం,రక్షాబంధనం,అంకురార్పణ మరియు మండప ఆరాధన వంటి ప్రత్యేక క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు.గ్రామ ఆడబిడ్డలు, మహిళలు మంగళహారతులతో తరలివచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మహాఅన్నదాన ప్రసాదరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామస్థులు పాల్గొని మొక్కులు  చెల్లించుకున్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 23 :** కొమ్మెర మల్లన్న స్వామి జరిగిన ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలని బాధితులకు తగు న్యాయం చేయాలని   బీసీ సంఘాలు డిమాండ్ చేశారు.కొమ్మెర మల్లన్న స్వామి జాతర లో జరిగినటువంటి ఘటన ఆటవిక మైనది పైశాచికమైనది.పసిపాప పై జాత్యహంకారపు దాడి వల్ల రెండు నెలల పసిపాప మరణించింది.బీసీ కులంలోని చాకల కుటుంబానికి చెందిన ఆ బిడ్డ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తల్లి వారి ఆవేదన అరణ్య రోధన్ అయింది.భారత రాజ్యాంగం ఆవిర్భవించి 70 సంవత్స రాల కాలం గడిచినప్పటికీ కూడా నీటికి కుల వివక్ష అంటరానితనం ఉందంటే సగటు భారతీయులుగా మనం ఇంకా సిగ్గుపడాలి.ఈ జాతి వివక్ష పైన అందరం ఏకమై పోరాటం చేసి సమానత్వాన్ని సాధించాల్సిన సమయం ఆసన్నమైందని అన్ని బీసీ ఎస్సీ సంఘాల అందరు కలిసి సమ సమాజ స్థాపనలో మన వంతు పాత్రను పోషించే విధంగా ముందుకు సాగాలని బీసీ సంఘాల మంథని నియోజకవర్గ అధ్యక్షుడు తోట రాజ్ కుమార్ గారు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ తోపాటు నిందితుల పైన మర్డర్ కేసు కూడా నమోదు చేసి వారిని కోర్టులో తక్షణమే హాజరు పరిచి చట్టపరమైన శిక్షను అమలయ విధంగా పోలీసు వారు తగుచర్యలు తీసు కోవాలని ఏదైతే బాధ్యత కుటుంబాలకు తగు రీతిలో ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్,వార్డు సభ్యులు గుంజపడుగు నవీన్,మిట్ట సందీప్ బీసీ సంఘాల జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి శంకర్,బిజెపి జిల్లా ఉపాధ్య క్షుడు పట్టగిరి రాము,కమాన్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, కమాన్పూర్BRS మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, జంగపల్లి శ్రీనివాస్,కొమ్ము శ్రీనివాస్, సాన సురేష్,మట్ట రాజయ్య,దాసరి రామచంద్రం,గంట శ్రీనివాస్, గన్న వరపు రాయమల్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడల్లో మెరిసిన పోలీస్ క్రీడాకారులు

**-పోలీస్ కమిషనర్ అభినందనలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (గోదావరిఖని) ఫిబ్రవరి 23 :** ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహిస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారుల ను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో హోరాహోరీగా నిర్వహించ బడిన క్రీడోత్సవాలు రెండు రోజుల క్రితం ముగిశాయి.ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అభినందించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై, పతకాలు సాధించిన క్రీడాకారులను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు క్రీడాకారులను అభినందించారు. క్రీడలకు సమయం కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహకారం అందించబడుతుందని తెలిపారు. క్రీడల్లో విజయం సాధించడం క్రమశిక్షణ, సమన్వయం మరియు నిరంతర సాధన వల్లే సాధ్యమని పేర్కొంటూ,శాఖ తరపున క్రీడాకారులకు అన్ని విధాల మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని,విధి నిర్వహణలో క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని తెలిపారు.4వ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ మీట్-2026లో కాలేశ్వరం జోన్ నుండి 150మంది పాల్గొనగా, అందులో 30 మంది క్రీడాకారులు 23 పతకాలు సాధించారు. అందులో బంగారు పతకాలు-7,వెండి పతకాలు -8,కాంస్య పతకాలు-8 ఉన్నాయి. రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన 15 మంది క్రీడాకారులు, ములుగు జిల్లా నుండి 5 మంది, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి 6 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 4 మంది పతకాలు సాధించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,ఏవో శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ కృష్ణ, ఆర్ఐలు శేఖర్, పెద్దన్న, సీసీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్ట్ పనుల పురోగతిపై మంత్రుల సమీక్షా సమావేశం

**-సమావేశంలో పాల్గొన్న ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్‌పాటిల్ ,కరీంనగర్,సిద్దిపేట, హనుమకొండ జిల్లాల కలెక్టర్ లు ,ఇరిగేషన్ అధికారులు , ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 23 :** గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేసేలా సమీక్షా సమావేశంలో చర్చ..గౌరవెళ్ళి ప్రాజెక్ట్ పై సమీక్షా సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల పౌరసరఫరాల శాఖమంత్రి మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్ట్ అనేక కారణాలు లీగల్ ఇష్యూస్ వల్ల చాలా కాలం నుండి ఆలస్యం అవుతుంది.హుస్నాబాద్ శాసనసభ్యులు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతరం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తో గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సిన అవశ్యకత,అవసరంపై మా మీద పదే పదే ఒత్తిడి తీసుకొస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో,సిద్దిపేట ,కరీంనగర్ , హనుమకొండ మూడు జిల్లాల కలెక్టర్ లు,రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ,ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ లో లీగల్ ఇబ్బందులు ఎలా క్లియర్ చేయాలి..అదే విధంగా ప్రాజెక్ట్ భూసేకరణ ,పనుల వేగవంతం పై ఎలా ముందుకు పోవాలో చర్చించడం జరిగింది.భూసేకరణ విషయంలో ఎలా ముందుకు పోవాలో వారికి హామీ ఇవ్వడం జరిగింది. భూసేకరణకు వెంటనే నిధులు విడుదల చేస్తామని మంత్రికి,అధికారులకు హామీ ఇవ్వడం జరిగింది.గౌరవెల్లి ప్రాజెక్ట్ లో న్యాయ చిక్కులు ఎలా అధిగమించాలో చర్చించడం జరిగింది.ఎల్లుండి సుప్రీం కోర్టులో కేసు విచారణ ఉంది.సుప్రీం కోర్టు లో ఎన్విరాన్మెంట్ కేసు గెలుస్తామని నమ్మకం విశ్వాసం ఉంది.గౌరవెల్లి ప్రాజెక్ట్ అన్ని విధాలుగా పూర్తి చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.దేవాదుల ప్రాజెక్టు నీళ్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి రావడానికి కావల్సిన పెండింగ్ పనులు పూర్తిచేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్‌గా 'హైదరాబాద్'

**-'రెడీ టూ వర్క్ ఫోర్స్' గా తెలంగాణ యువత ఆవిష్కరణలకు ఊతమిచ్చే ఇన్నోవేషన్ ఎకో సిస్టం ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 23 :** ఐటీ మాత్రమే కాకుండా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, లైఫ్ సైన్సెస్,హెల్త్ కేర్,ఏరో స్పేస్, మాన్యు ఫ్యాక్చరింగ్, ఫిన్ టెక్, డీప్ టెక్, రిటైల్ తదితర రంగాల్లోనూ హైదరాబాద్ ను 'గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్'గా మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశు ద్ధితో కృషి చేస్తోందని రాష్ట్రఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.అందుకోసం ...పరిశ్రమల అవసరాలకు అనుగుణం గా తెలంగాణ యువతను 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తీర్చిదిద్దడం, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే గ్లోబల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సోమవారం నానక్ రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో అంతర్జాతీయ బీమా దిగ్గజం హార్ట్ ఫోర్డ్ 1.5లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 1200 మంది ఉద్యోగుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన'ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... అంతర్జాతీయ విస్తరణలో భాగంగా రెండు శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన హార్డ్ ఫోర్ట్ హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం ఇక్కడి ప్రతిభకు, డిజిటల్ ఇంజనీరింగ్‌లో మన నాయకత్వానికి దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. ఈ కేంద్రం ద్వారా ఏఐ,రిస్క్ ఇంటెలిజెన్స్‌తో కూడిన ఆధునిక బీమా రంగంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందన్నారు.నగరంలో ఇప్పటికే 400కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు(జీసీసీ)సేవలు అందిస్తు న్నాయన్నారు.ఈ జాబితాలో మారియట్, మెక్‌డొనాల్డ్స్,యూబీఎస్, డాజన్, వాన్‌గార్డ్,ఎలీ లిల్లీ, హెచ్ సీఏ హెల్త్ కేర్, సిటిజన్స్ బ్యాంక్ లాంటి దిగ్గజ సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయన్నారు. వీటిని కేవలం బ్యాక్ ఎండ్ ఆపరేషన్స్‌కు మాత్రమే పరిమితం చేయకుండా... గ్లోబల్ వాల్యూ సెంటర్లుగా మార్చేలా అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నా మన్నారు.పారదర్శక పాలన, సమర్థవంతమైన నాయకత్వం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో సంస్కరణలు, ఆధునిక డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి తదితర అంశాలు హార్ట్ ఫోర్డ్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణను తమ గమ్యస్థానంగా ఎంచుకునేందుకు దోహదపడు తున్నాయన్నారు.తాజాగా ప్రారంభించిన ఈ కార్యాలయం యూఎస్ లోని హార్ట్ ఫోర్డ్, చికాగో,షార్లెట్,కొలంబస్ లో ఉన్న టెక్నాలజీ కేంద్రాలకు అనుబంధంగా పని చేస్తూ...ఏఐ, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్,అడ్వాన్స్డ్ టెక్నాలజీ డెవలప్ మెంట్ పై దృష్టి సారిస్తూ 'ఇంజనీరింగ్ ఎక్స్ లెన్స్ హబ్'గా పని చేస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు.కార్యక్రమం లో హార్ట్ ఫోర్డ్ ప్రెసిడెంట్ మోరిస్ టూకర్, చీఫ్ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ క్లైర్ బర్న్స్, సీఐవో శేఖర్ పన్నాల,హార్ట్ ఫోర్డ్ ఇండియా ఎండీ అండ్ హెడ్ సూర్య తమ్మిరాజు, సీటీవో ఇమ్రాన్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే అరెస్టులు గర్హనీయం

**-హుజురాబాద్‌లో బిజెపి నిరసన**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 23 :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అక్రమ అరెస్టులను నిరసిస్తూ సోమవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్యేలపై,హిందువులపై జరుగుతున్న దాడులు,అకృత్యాల ఖండిస్తున్నామని అన్నారు.తన పార్టీ అధ్యక్షుడిని, ఎమ్మెల్యేను అక్రమంగా అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. ప్రశ్నించిన వారిని అక్రమ అరెస్టు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తోందని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్య మాను కోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు



తూర్పాటి రాజు,బిజెపి సీనియర్ నాయ కులు కొలిపాక శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, నరాల రాజశేఖర్, యాంసాని శశిధర్, మోటపోతుల రాకేష్, క్యాస వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం



**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-మొత్తం154 దరఖాస్తుల రాక**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 23 :** ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమఅగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగాపరిష్కరించాలనిఆదేశించారు .మొత్తం 154 దరఖాస్తులు రాగా, ఆయాశాఖల అధికారులకు పంపారు. ముందుగా గత ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీని పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 72, గృహ నిర్మాణ శాఖకు 17, జిల్లా పంచాయతీ అధికారికి 15,డీఆర్డీఓకు 8, జిల్లా సంక్షేమ శాఖకు 7, ఎండీ సెస్ కు 6, ఎస్డీసీకి 5, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారికి 4 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా వైద్యాధికారికి మూడు చొప్పున, ఎస్పీ కార్యాలయానికి 2, జిల్లా అటవీశాఖ అధికారి, జిల్లా ఎక్సైజ్ శాఖ, జిల్లా ట్రెజరీ శాఖ, పశు సంవర్ధక శాఖ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సిరిసిల్ల, ఎంపీడీఓ ఎల్లారెడ్డిపేట, డీఎం ఆర్టీసీ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ పేరు

# నిలపడం హర్షణీయం



**-రామగుండం సిపి కిషోర్ అంబర్ ఝా**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 23 :** పోలీస్ క్రీడల్లో రాణించి రామగుండం పోలీస్ కమిషనర్ పేరును నలుదిక్కుల వ్యాపించ చేయడం హర్షనీయమని రామగుండం పోలీస్ కమిషనర్ కిషోర్ అంబర్ ఝా అన్నారు.కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న క్రీడల్లో కూరపాటి శ్రీలతకు గోల్డ్ మెడల్ తో పాటు కౌంస్య పథకం సాధించగా రామగుండం కమిషనరేట్ లో కమిషనర్ కిషోర్ అంబర్ ఝా, అడ్మిన్ శ్రీనివాస్,ఈ ఆర్ ఐ ఎసిపి ప్రతాప్,ఏసీబీ మడత రమేష్ తదితరులు అభినందించారు.ఈనెల 16 నుండి 20 వరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని హైదరాబాదు లో తెలంగాణ పోలీస్ గేమ్స్ స్పోర్ట్స్ సింగిల్ లో యోగ ఆర్టిస్ట్ కె అలాగే యోగా ట్రెడిషనల్ లో కౌంస్య సాధించింది.దీంతో కమిషనరేట్ లో ఘనంగా సన్మానించి సిపితోపాటు పలువురు అభినందించారు. రామగుండం పోలీస్ కమిషనర్ రేట్ ను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవాలని మంచి పేరు తేవాలని కోరారు. ప్రతి పోలీస్ క్రీడాకారుడు, క్రీడాకారిణులు, తమ సత్తా చాటారాన్ని వారికి అందరికీ శుభాకాంక్షలు అని సిపి కమిషనర్ అంబర్ ఝా పేర్కొన్నారు.